నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 12, ఏప్రిల్ 2024 పేజీలు: 04



## బాల్య వివాహాలను ప్రోత్సహించొద్దు

### నాయకుల ప్రతిజ్ఞ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**




బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి బాల్య వివాహరహిత భారతదేశాన్ని నిర్మించాలని పలువురు నాయకులు వ్యక్తం చేశారు. గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మిగతా 2లో..



## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం: అభ్యర్థి శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:**

వివిధ పార్టీల నుండి సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలు, అన్ని మతాల ప్రజలు రాష్ట్ర సంక్షేమ పథకాలనుకు ఆకర్షితులై, మా మద్దతు హస్తంకే అంటూ ముందుకు వస్తున్నారని తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం 7వ వార్డు పరిధిలోని లాల్ బజార్, గాంధీ నగర్, చిన్న కామేళ, సెంట్రల్ బట్రి నుంచి సుమారు 200 మంది వివిధ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరాలని తెలిపారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

- ఎమ్మెల్యేకు ముస్లిం పెద్దలు చిరు సన్మానం
- కులమతాలకు అతీతంగా రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న పెద్దలు



## మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగుతాయి

- కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు
- తన భార్యకు చదువు నేర్పి మహిళ విద్యకోసం ఎంతో కృషి

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్ ఓల్డ్ బోయిన్‌పల్లి:**

శుద్రులకు అతిశుద్ధులకు అభ్యున్నతి కోసం కృషిచేసిన బహుజన చైతన్య మహాయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్ధం మిగతా 2లో..



## మనిషిని మహెూన్నతుడిగా తీర్చిదిద్దేది విద్యే..

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, మల్లాపూర్:**

మనిషిని మహెూన్నతుడిగా తీర్చిదిద్దే విద్య ఒకటేనని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు అందరికీ విద్యను అందించి కృషి చేసిన మహనీయుడు తత్వవేత్త సంఘసంస్కర్త మాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సైనికపురి మరియు మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద జరిగిన మహా జ్యోతిరావు మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్

శుక్రవారం 12, ఏప్రిల్ 2024

# మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగుతాయి

(మొదటిపేజీ తరువాయి..)

నరసింహ యాదవ్ తెలిపారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో, మహాత్మా జ్యోతి రావు పులే 197వ జయంతి వేడుకలను, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో, పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... అన్ని వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి, అణగారిన వర్గాల ఐక్యత అభివృద్ధి కోసం పాటుపడిన గొప్ప మహానుభావుడు పూలే అని ఆయన కొనియాడారు. బహుజనుల కోసం జ్యోతిరావు పూలే ఎంతో శ్రమించారని, తన భార్యకు చదువు నేర్పి మహిళల విద్య కోసం ఎంతో కృషి చేసిన గొప్ప పోరాట యోధుడు జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను కొనియాడారు. బోయిన్‌పల్లికి చెందిన వేముల శ్రీను అనే వ్యక్తి, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రీ జంగయ్య, ఏనుగుల తిరుపతి, మట్టి శ్రీనివాస్, జె.రాజు గౌడ్, మేకల హరినాథ్, బుర్రి యాద గిరి, మక్కల సత్యనారాయణ, పోచయ్య, బాలరాజు, మహిళలు రోజా, శశికళ, సంతోషి, దేవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్యే..

(మొదటిపేజీ తరువాయి..)

పూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతవాది ఫూలే సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే చదువు లేనిది జ్ఞానం లేదు జ్ఞానం లేనిది పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాలలో నిమ్న జాతుల కోసం మహిళల కోసం దేశంలో మొట్టమొదటిసారిగా పాఠశాలను ఏర్పరిచిన మహానీయుడు జ్యోతిరావు పూలే విద్యా వ్యాప్తి ద్వారా కుల వివక్షతను సాంఘిక దురాచారాలను మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారు కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాల అణిచివేతలకు వివక్షతలకు గురైనటువంటి బడుగు బలహీన వర్గాలలో ఆత్మ ధైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మైపాల్ రెడ్డి చర్లపల్లి అధ్యక్షుడు గిరిబాబు వంశీ రాజ్ మల్లేష్ నవీన్ గౌడ్ మహేష్ గౌడ్ కుమారస్వామి పాల్గొన్నారు.





# ఘనంగా రంజాన్ వేడుకలు



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 11:** గత నెల రోజుల నుండి రంజాన్ వేడు కల సందర్భంగా ముస్లిం పెద్దలు, యువ కులు, చిన్నారులు, మహిళలు నెల మొత్తం కటోర దీక్షతో రోజా పాటిస్తూ దీక్షలు చేయ డం జరిగింది. గురువారం రంజాన్ పండు గ సందర్భంగా ముస్లిం మైనార్టీ పెద్దలు నూతన వస్త్రాలు ధరించి పండుగ వేడుకల కు జరుపుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా మైనార్టీ పెద్దలు రంజాన్ వేడుకలను కన్నుల పండుగ నిర్వహించుకున్నారు. పం డుగ సందర్భంగా జమా మసీదులో ముస్లిం పెద్దలు అల్లాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మసీదులను విద్యుత్ అలంకరణ లతో తీర్చిదిద్దారు. ప్రతి ఒక్కరూ పండుగ సందర్భంగా కుల మతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా కలుస్తూ ఆ లింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు ఒకరినొక రు తెలుపుకున్నారు. ప్రతి ఇంట్లో ముస్లిం సోదరులు పండుగ వాతావరణంలో మునిగి తే లేరు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీస్ యంత్రాంగం ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. అమ్రా బాద్ మండలం మన్ననూరు గ్రామంలో అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు ముస్లిం మైనార్టీ పెద్దలు, కో ఆప్షన్ నెంబర్ రహీం లో కలిసి ఎమ్మెల్యేకు రంజాన్ పండుగ సందర్భంగా చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ, ముస్లింలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను ప్రోత్సహించొద్దు

(మొదటిపేజీ తరువాయి..)

ఈద్గా మైదానంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొ న్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసిన రాష్ట్ర ప్రణా ళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి లు ఎన్నికల అనంతరం కరచాలనం చేసుకొని అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలను తుదముట్టించాలని అన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డ్ పై సంతకాలు చేసి బాల్య వివాహ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు చిన్నమ్మ థామస్, ఆల్విన్ కొమ్మ చంద్రశేఖర్ తోట కన్నన్ కుమార్ అనకొండ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భవన్‌లో పూలే జయంతి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజాభవన్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక శాసనసభ్యులు మెగా రెడ్డి హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ అందాలన్న సంకల్పంతో ఎంతో కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన పోరాట యోధుడు పూలే అని కొనియాడారు.



# షార్ట్ సర్క్యూట్‌తో సామాన్లు దగ్ధం..

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సూర్యచంద్ర స్కూల్ రోడ్డులో గల గోపాల్ ముదిరాజ్ అనే వ్యక్తి ఇంట్లో ఈ నెల 9న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో విలువైన సామాన్లు కాలి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ కు ఫోన్ చేసి పంచనామా చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు. ప్రభుత్వం తరపున గోపాల్ ముదిరాజ్ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు న్యాయవాది డి. కిరణ్ కుమార్ నాయకులు చీర్ల జనార్దన్ రాగి వేణు భాస్కర్ బాబా వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఈద్ ముబారక్

**ఈద్గాలో ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మెగా రెడ్డి, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి**







**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు చేపట్టిన నెల రోజుల కఠిన ఉపవాస దీక్షలను గురువారం వదిలిపెట్టారు. జిల్లా కేంద్రంలోని గోపాల్పేట రోడ్డులో గల ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డిలు ఈద్గా దగ్గరికి వెళ్లి వారిని ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేస్తూ అల్లా అనుగ్రహం పొందుతారని అన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

**ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి**

**ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కొనియాడారు. గురువారం ఆయన జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక చైతన్యం కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి నాయకులు సతీష్ మాదిగ కదిరె రాములు కిరణ్ కుమార్ ఖమార్ మియా అక్తర్ హనీస్ నారాయణ పెంటన్న రాగి వేణు పాండురావు మెంటపల్లి రాములు చిర్ల జనార్ధన్ దివాకర్ యాదవ్ రోహిత్ ఆసిఫ్ ప్రవీణ్ రెడ్డి దిలీప్ గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్లు మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు





**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఏప్రిల్ 11:** మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలను ముస్లిం సహోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు ప్రార్థనలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, రంజాన్ మాసంలోనే కురాన్ ఆవిర్భవించిందని నమ్ముతామని అందుకే ఈ పండుగతో ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటామని అన్నారు. నెలవంక చూసినప్పుడు రంజాన్ ఉపవాసం చివరి రోజు సాయంత్రం చంద్ర రాత్రి జరుపుకుంటామని తెలిపారు.చంద్ర రాత్రిలో కుటుంబాలు స్నేహితులు అందరూ కలిసిమెలిసి విందులో పాల్గొంటామని, నెలవంక ని చూసిన మరుసటి రోజు రంజాన్ పండుగ చేసుకుంటామని అన్నారు.అదేవిధంగా బుధవారం తో రంజాన్ ఉపవాస దీక్షలు ముగిశాయని, అని అన్నారు. అదేవిధంగా ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రంజాన్ మాసం ముగిసిన తర్వాత షెహ్వాల్ మాసం ప్రారంభంరంజాన్ పండుగ ను ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం రంజాన్ తొమ్మిదో నెల.ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ప్రధాన పండుగ ఈద్ ఉల్ ఫితర్. నెల రోజుల పాటు సాగిన ఉపవాస దీక్షలు ముగించి రంజాన్ పండుగ ఘనంగా జరుపుకుంటామని అన్నారు.రంజాన్ అనేది అరబిక్ పదం నుంచి వచ్చిందని ఇస్లాంలోనే ఐదు ముఖ్యమైన భాగాలు ఉన్నాయి అని అన్నారు. వాటిలో రంజాన్ ఒకటి. షహదా అంటే దేవుడిని నమ్మటం, సలాత్ అంటే ప్రార్థించడం, జకాత్ దానం ఇవ్వడం, సామ్ రంజాన్ సమయంలో ఉపవాసం పాటించడం, హజ్ మక్కాకు తీర్థయాత్రకు వెళ్ళడం అనేవి ఐదు ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారని అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను చాలా ఉత్సాహంగా జరుపుకుంటామని, తెల్లవారుజాము నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటామని అన్నారు. శాంతి, సంతోషం,మార్గదర్శకత్వం ఇవ్వమని కోరుకుంటూ ప్రార్థిస్తామని అన్నారు. రంజాన్ మాసంలో దానాలు, దాతృత్వ కార్యక్రమాలు చేపడతామని అన్నారు.రంజాన్ ముగింపులో ఖద్ర్ అని పిలిచే ఒక ప్రత్యేకమైన రాత్రి జరుపుకుంటామని, ఇది సంవత్సరంలో అత్యంత పవిత్రమైన బుధవారం రాత్రిగా పరిగణిస్తామని అన్నారు.ఆయురారోగ్యాలు, దీవెనలు కలగాలని కోరుకుంటూ మనస్ఫూర్తిగా భగవంతుడిని అల్లాని ప్రార్థిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. రంజాన్ పండుగ ను పురస్కరించుకొని ముస్లింల ప్రార్థన స్థలానికి స్థానిక ఎస్ఐ మధుబాబు హాజరై ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలని ఎలాంటి గొడవలు లేకుండా మత సామరస్యాన్ని ప్రతీక గా రంజాన్ పండుగని, నిలవాలని వారు ముస్లిం సోదరులు కోరారు.



# మతసామరస్యానికి ప్రతీక రంజాన్



**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు చోట్ల నిర్వహించిన రంజాన్ వేడుకల్లో కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు. బాలంరాయి, కారా నా, రసూల్ పురలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అభ్యర్థి నివేదిత లు ముస్లింలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యురాలు అనిత ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ.ఎన్ శ్రీనివాస్ తో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.



# మతసామ్రస్యానికి ప్రతీక రంజాన్ మాసం: నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్





నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి ఏప్రిల్ 11 : గురువారం రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు మరియు యువకులకు శు భాకాంక్షలు తెలియజేసే కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వేములపల్లి మండల కేంద్రంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని ఇదేవిధంగా కులమత బేధాలు లేకుండా దేశంలోని ప్రతి ఒక్కరూ కలివిడిగా కలిసి ఉండాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు బొంగర్ల వినోద్,పుట్టల జానయ్య, పుట్టల గురువయ్య, పాల్గొన్నారు

# ప్రజా భవన్‌లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రజా భవన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక శాసనసభ్యులు మెగా రెడ్డి హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ అందాలన్న సంకల్పంతో ఎంతో కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన పోరాట యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.

# కిడ్నీ బాధితుడికి ఎల్ వో సి ఇప్పించిన డాక్టర్ ఆదిత్య రెడ్డి



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: గోపాల్పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి రామాంజనేయులు అనే వ్యక్తికి రెండున్నర లక్షల ఎల్ఓసి ని ఏఐసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఇపించినట్లు మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరగా వైద్యులు పరీక్షించి రోగికి డయాలసిస్ చేసేందుకు ఖర్చులు అవుతాయని చెప్పడంతో ఆదిత్య రెడ్డి వెంటనే ప్రభుత్వం తరపున ఎల్ఓసి ఇప్పించాడని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏదుట్ల సింగిల్ విండో డైరెక్టర్ రాములు తిరుమలపురం పర్వతాలు యాదవ్ ఏదుట్ల పర్వతాలు పబ్బతి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్



ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్: ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ పండుగ అని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం రెండో వార్డు రసూల్ పుర, పలుచోట్ల రంజాన్ వేడుకలలో ఆయన పాల్గొని, ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధనరాజ్, శ్యామ్ రెడ్డి, అబ్దుల్, వహాబ్ ఎండి ఫస్సి, దేవరాజు, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# మత సామ్రాస్యానికి ప్రతీక రంజాన్ పండుగ





నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి ఏప్రిల్ 11 :

గత నెల రోజుల నుండి రంజాన్ ఉపవాస దీక్షలు నిర్వహించి రంజాన్ పండుగ మహోత్సవాన్ని జరుపుకున్నటువంటి ముస్లిం సోదరులకు మరియు యువకులకు వేములపల్లి మండల కేంద్రంలో వివిధ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వివరాలలోకెళితే గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు మరియు కార్యకర్తలు స్థానిక ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలి కాంతారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నుండి వేములపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నాగవల్లి శంకర్ ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేయ జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ అనేది మతసామ్రాస్యానికి ప్రతీక అని రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు ఎంతో కఠినమైన ఉపవాస దీక్ష పాటించి రంజాన్ మాసాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని. దీనిని అనుకరించి కులమత బేధాలు,మతసామ్రస్యాలు లేకుండా వారికి శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చామని అన్నారు.ఇదే సోదర భావంతో దేశంలోని ప్రతి ఒక్కరూ అన్నదమ్ములుగా కలిసి ఉండి మతసామరస్యాలకు అనుగుణంగా కలివిడిగా ఉండాలని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు

# కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలి

**రంజాన్ పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్**

ఫోకస్ న్యూస్ కంటోన్మెంట్: రంజాన్ పర్వదినం సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని, బొలంరాయి లోని ఈద్గాలో రంజాన్ వేడుకల్లో పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించిన, కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ మరియు మల్కాజ్ గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి లు ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని, ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి, భారతీయ ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలతో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు సంఖ్యలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

- అంబేద్కర్ నాగరాజు
- అంబేద్కర్ స్వచ్ఛంద సేవ సంస్థలో పనిచేయాలనుకునే వాళ్ళు ఉంటే సంప్రదించగలరు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి

మాగి ముఖేష్, చింతకాని ఏప్రిల్ 11:



చింతకాని మండల ప్రతి గ్రామ ప్రజలకి ఈనెల ఏప్రిల్ 14 అనగా వచ్చే ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా చింతకాని మండలంలో ఎన్నడూ జరగని విధంగా మరి అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ నాగరాజు ఆధ్వర్యంలో ఈ యొక్క అంబేద్కర్ జయంతి ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలో ఉన్న అంబేద్కర్ వారసులు అంబేద్కర్ యొక్క కమిటీ సభ్యులు అందరు కూడా ఈ యొక్క ప్రోగ్రాంకి ఎండ రాకముందే ఉదయం 10 గంటలకు హాజరు కావాలి. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి పెద్దవారి నుంచి చిన్న వారి వరకు కూడా కొబ్బరికాయ, పూలమాల చేసే సౌకర్యం కల్పించబడుతుంది. అదేవిధంగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమం కలదు. డాక్టర్ కోట రాంబాబు గారు, డాక్టర్ కొరపాటి ప్రదీప్ గారి బృందం మరియు విజయలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ నాగేశ్వరావు గారు వీళ్ళు ముగ్గురు డాక్టర్లు అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొనటానికి వస్తున్నారు. అలాగే ప్రతి గ్రామంలో ఉన్న స్వచ్ఛందంగా బ్లడ్ ఇవ్వడానికి కూడా తలసేమియా వ్యాధి పిల్లలకి బ్లడ్ ఇవ్వడానికి తప్పనిసరిగా ఆరోజు 10 గంటలకల్లా రావాలని కోరుకుంటున్నాను. ఉదయం 10 గంటలకు చింతకాని మండలంలో మన అంబేద్కర్ జయంతి అయిపోయిన తర్వాత ప్రతి గ్రామంలో సాయంత్రం ఐదు గంటలకు కూడా ప్రతి గ్రామంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు చేపట్టాలి. అలానే ప్రతి గ్రామం నుంచి మహిళలు కూడా అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. వీలైతే గ్రామం లో గ్రామ పెద్దల సహకారంతో ముగ్గులు పోటీలు కూడా నిర్వహించాలన్నారు. అందుకనే ముందుగా అందరు కూడా ప్రతి గ్రామ సర్పంచి వార్డ్ మెంబర్లు,ఎంపీటీసీలు,ఎంపీపీ గారు ఇంకా మిగతా ప్రజాప్రతినిధులు ఎవరైనా కులమత బేధములు లేకుండా హాజరుకావాలన్నారు. కంపల్సరిగా ఏప్రిల్ 14 వచ్చే ఆదివారం ఉదయం పదిగంటలకి మరి చింతకాని మండలంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించబడుతుంది. కావున ప్రతి ఒక్కరూ ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిం దిగా అంబేద్కర్ నాగరాజు అన్నారు. మరి ముఖ్యంగా అంబేద్కర్ స్వచ్ఛంద సేవ సంస్థలో పనిచేసే వాళ్లు ఎవరైనా ఉంటే ఈ సంస్థలో మెంబర్ షిప్ పొందాలనుకునే వారికి ప్రత్యేకంగా అంబేద్కర్ స్వచ్ఛంద పాసులు ఇవ్వబడతాయి.కావున స్వచ్ఛందంగా పనిచేసే వాళ్లు ఉంటే ఏప్రిల్ 14 లోపు 6301360449 అంబేద్కర్ నాగరాజ్‌ను సంప్రదించవచ్చు.

## బడుగుల స్ఫూర్తిదాత మహాత్మ జ్యోతిరావు పూలే

– నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో గోవిందరావు చిమ్నబాయి దంపతులకు జన్మించారు మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన వ్యక్తి సామాజిక దర్శానికుడు మహాత్మ జ్యోతిరావు పూలే సత్యం సమానత్వం ఆయన తత్వం బడుగుల జీవితాల్లో వెలుగు నింపిన సూర్యుడు ధర్మపత్ని సైతం ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన విజ్ఞాని మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన జయంతి సందర్భంగా నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

– ఎన్నికల బ్రోచర్ విడుదల చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:




నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు. గురువారం నంది హిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల బ్రోచర్ ను విడుదల చేసి మాట్లాడారు. నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కంటే పార్లమెంట్ ఎన్నికల్లో రెట్టింపు ప్రచారం చేసి మల్లు రవిని ఎంపీగా గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. ఇక్కడ మల్లు రవి గెలిస్తే రైల్వే లైన్ ఫారెస్ట్ యూనివర్సిటీ లాంటి అతిపెద్ద పనులను చేపట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్ మాదిగ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చందర్ నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి!

– బిఆర్ఎస్ రాష్ట్ర యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి!

నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 10:

నాగర్ కర్నూల్ పట్టణంలో రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మైనార్టీ సోదరులు స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నాగం శశిధర్ రెడ్డి టిఆర్ఎస్ లీడర్లు మీదుగా వద్ద ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉయ్యాలవాడ భీముడు కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ సలీం బంగారయ్య ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వారంలో బీజేపీ మహిళా మోర్చా పూర్తిస్థాయి కమిటీ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: వారం రోజుల్లో బిజెపి మహిళా మోర్చా పూర్తిస్థాయి కమిటీని పూర్తి చేస్తామని జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా మోర్చా పూర్తిస్థాయి సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపుకు మహిళా మోర్చా ముందుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులను కలిసేలా ఇంటింటి ప్రచారం ప్రారంభించి అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు వారణాసి కల్పన జిల్లా ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ పద్మమ్మ పాల్గొన్నారు.





## రంజాన్ శుభాకాంక్షలు: సతీష్ యాదవ్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఈద్గా మైదానానికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులకు ఆలింగనం చేసి ఈద్ ముబారక్ చెప్పారు. ఈ సందర్భంగా టీజేఎస్ ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ ముస్లిం మత పెద్ద మౌలానా సాబ్ కు ఆయన పవిత్ర మైరుమా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బి.రాములు మాజీ కౌన్సిలర్ ఎర్ర శ్రీను కొత్తగొల్ల శంకర్ గందు శివ నాగవరం వెంకటేష్ గంధం నాగరాజు గులాం ఖాదర్ వహీద్ స్టార్ రహీం ఖాదర్షా శివకుమార్ పాల్గొన్నారు.